141) శ్రీ

ప॥ నిర్మలులు వీరు నిత్యసుఖులు। కర్మదూరులు విష్ణుకైంకర్యపరులు॥

చ॥ పరమజ్ఞానసంపన్నులగువారికిని। అరుదుగా దిచటిమహదైశ్వర్యము।
హరికృపాధనము చేనబ్బినమహాత్ములకు। సరకుగాకుండు పంచల నిధానములు॥

చ॥ బలిమిని వేదాంతపట్టభద్రులకు నిల। బలురాజ్యపదవు లిరుగడబంట్లు।
లలిమీర హరిచక్రలాంఛనపుశూరులకు। యెలమి విజయముల్లెల్ల నింటిలో నుండు॥

చ॥ యీావలను శ్రీవేంకటేశుశరణాగతుల-। కావటించినపుణ్య మడువుగాదు।
దైవజ్ఞులయినయీాధర్మస్వరూపులకు। వేవేలభోగములు వెనుతగులుచుండు॥